జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 27 | జులై | 2025 ◆ పేజీలు : 5

## క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి


- ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు సకాలంలో పూర్తి చేయాలి
- వర్షాకాలంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలి




ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘు రామిరెడ్డి

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 26, ప్రజా జ్యోతి:** ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను సకాలంలో పూర్తి చేయాలని,

మిగతా 2 లో...



2 లో..

### కనీస వేతనాల బోర్డు నియామకంపై...
# న్యాయ విమర్శలు

- బోర్డు తటస్థతపై ప్రశ్నలు..
- హైకోర్టు నోటీసులు, చర్యలపై ప్రశ్నార్థకం
- నియామకం కనీస వేతనాల చట్టం సెక్షన్ 8, 9లకు విరుద్ధం..!
- ఇప్పటికే బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ తీరు పట్ల విమర్శలు
- ఎంపికై 16 నెలలు కావస్తున్న కార్మిక సమస్యల పై స్పందన కరువు

రాష్ట్రంలోని కనీస వేతనాల బోర్డు నియామకంపై న్యాయ విమర్శలు వినబడుతున్నాయి. అసంఘటిత రంగ కార్మికుల హక్కులను సమర్థవంతంగా కాపాడాల్సిన ఈ బోర్డు నేతృత్వం.. ఇప్పుడు చట్టబద్ధతపైనే ప్రశ్నలు ఎదుర్కొంటోంది. బోర్డు చైర్మన్ గా జనక్ ప్రసాద్, సభ్యుడిగా ఎస్. నరసింహారెడ్డిని ప్రభుత్వం నియమించడంపై హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ట్రేడ్ యూనియన్ కార్యకర్త జి. శ్రీనివాస్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో.. ఈ నియామకాలు కనీస వేతనాల చట్టం సెక్షన్ 8, 9లకు విరుద్ధంగా జరిగాయని ఆరోపించారు.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



### ఎర్రజెండా లేని..
# ఖండం లేదు

ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ కమ్యూనిస్టు పార్టీ

- కమ్యూనిస్టులం పౌరుషంలో ముందుంటాం
- ప్రజలపక్షంగా నిలబడి పోరాడేందుకు దిశా, దశ చూపించేందుకే మహాసభలు
- వృధా త్యాగాలు వద్దని మావోయిస్టులకు పిలుపునిస్తున్నాం... సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు
- వ్యాపారాలు అడ్డుపెట్టుకొని చట్టసభలలో అడుగు పెడుతున్నారు... నెల్లికంటి సత్యం ఎమ్ ఎల్ సి
- మనిషి మనుగడ,సమానత్వం కోసం పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ... ఎస్ కే సాబీర్ పాషా సిపిఐ జిల్లా కార్యదర్శి

5 లో...

### భద్రాద్రి వద్ద
# ఉధృతంగా గోదావరి

- 35.2 అడుగుల వద్ద గోదావరి వరదప్రవాహం



**భద్రాచలం, జూలై 26,ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరిలోకి వరదనీరు చేరడంతో భద్రాచలం వద్ద శనివారం సాయంత్రానికి 35.2 అడుగుల వద్ద గోదావరి ప్రవహిస్తోంది. శనివారం ఉదయం 6 గంటలకు 31.3 అడుగులు ఉన్న గోదావరి వరద ప్రవాహం క్రమక్రమంగా


మిగతా 2 లో...

**భద్రాచలం , జూలై 25, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణానికి చెందిన ఓ ప్రముఖ వైద్యుడు నాగేశ్వరరావు తన క్లినిక్ లో ఉన్న సమయంలో పోలీస్ ఆఫీసర్ ఫోటో ఉన్న నంబర్ నుంచి వాట్సప్ వీడియో కాల్ వచ్చింది. పోలీస్ ఆఫీసర్ ఫోటో చూసేసరికి క్లినిక్ లో బిజీగా ఉన్నపటికీ ఫోన్ లిఫ్ట్ చేశాడు.వీడియో కాల్ చేసిన సదరు వ్యక్తి ప్రముఖ వైద్యుడు నాగేశ్వరరావు తో మీ పేరు మీద బెంగుళూరు లో 17 కేసులు ఉన్నాయని ,మీ ఆధార్ కార్డు దుర్వినియోగం అయిందని ,మీ పేరు తో ఉన్న మరో ఫోన్ నెంబర్ తో చట్ట వ్యతిరేక పనులు జరిగాయని ,మిమ్మలిని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నాము ... తలుపులు కిటికీలు ..

మిగతా 2 లో...




# మిమ్మల్ని "డిజిటల్ అరెస్ట్" చేస్తున్నాము



- భద్రాద్రి లో ప్రముఖ కంటి వైద్యుడికి బెదిరింపులు
- కొత్త పంథాతో బరితెగిస్తున్న సైబర్ నేరగాళ్లు

## కనీస వేతనాల బోర్డు నియామకంపై న్యాయ విమర్శలు

**కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 26, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలోని కనీస వేతనాల బోర్డు నియామకంపై న్యాయ విమర్శలు వినబడుతున్నాయి. అసంఘటిత రంగ కార్మికుల హక్కులను సమర్థవంతంగా కాపాడాల్సిన ఈ బోర్డు నేతృత్వం.. ఇప్పుడు చట్టబద్ధతపైనే ప్రశ్నలు ఎదుర్కొంటోంది. బోర్డు చైర్మన్ గా జనక్ ప్రసాద్, సభ్యుడిగా ఎస్. నరసింహారెడ్డిని ప్రభుత్వం నియమించడంపై హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ట్రేడ్ యూనియన్ కార్యకర్త జి. శ్రీనివాస్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో.. ఈ నియామకాలు కనీస వేతనాల చట్టం సెక్షన్ 8, 9లకు విరుద్ధంగా జరిగాయని ఆరోపించారు. చైర్మన్, సభ్యులుగా స్వతంత్ర వ్యక్తులను నియమించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ట్రేడ్ యూనియన్ నేతలే నియమితులవడం వల్ల బోర్డు తటస్థత కోల్పోతుందని పిటిషన్ లో పేర్కొన్నారు. దీనిని పరిశీలించిన న్యాయస్థానం కనీస వేతనాల బోర్డు చైర్మన్ గా నియమించిన పద్ధతిపై సందేహాలు వ్యక్త పరుస్తూ తాజాగా ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

### చట్ట విరుద్ధ నియామకం..?

జీవో నెంబర్ 443, 21ల మేరకు జనక్ ప్రసాద్ ను చైర్మన్ గా, ఎస్. నరసింహారెడ్డిని సభ్యుడిగా నియమించిన ప్రభుత్వ నిర్ణయంపై జి. శ్రీనివాస్ అనే ట్రేడ్ యూనియన్ కార్యకర్త ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ నియామకాలు మినిమం వేజెస్ యాక్ట్ , సెక్షన్ 8, 9లకు వ్యతిరేకంగా జరిగాయని వాదించారు. చైర్మన్, సభ్యులుగా స్వతంత్రులు ఉండాలని చట్టం స్పష్టంగా చెబుతున్నప్పటికీ, ట్రేడ్ యూనియన్లకు చెందినవారినే ఎంపిక చేయడంపై పిటిషన్ లో అభ్యంతరం తెలిపారు. దీంతో ఈ కేసుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ పి. శ్యాం కోశి ధర్మాసనం విచారణ చేపట్టింది. రిజిస్ట్రీ అభ్యంతరాలను పక్కనపెట్టి నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ తో పాటు జనక్ ప్రసాద్, నరసింహారెడ్డిలకు వ్యక్తిగత హోదాలో నోటీసులు పంపిస్తూ, పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది.


### ఆశల్ని అందుకోని జనక్ నాయకత్వం..

బోర్డు చైర్మన్ గా నియమితులైన బి. జనక్ ప్రసాద్ గతంలో సింగరేణి కార్మిక సంఘంలో చురుకుగా వ్యవహరించిన నాయకుడు. దీంతో ఆయన ఈ బోర్డ్ చైర్మెన్ గా నియామకమయిన సమయంలో కార్మిక వర్గాల్లో గట్టి నమ్మకం ఏర్పడింది.ఇక తమ కష్టాలు తెలిసిన నాయకుడు ఆ హోదాలో ఉండటంతో.. వేతనాలలో స్పష్టత, జీవితాల్లో మార్పు వస్తుందని నమ్మారు. అయితే ఇప్పటికే ఎంపికై 16 నేలెలు గడిచినా కూడా బోర్డు నుంచి ఎ ఒక్క కార్యాచరణ, గైడ్ లైన్, ఎటువంటి అమలు చర్యలు, ఖచ్చితమైన విధాన నిర్ణయాలు వెలువడకపోవడంతో ఇప్పుడు ఆ నమ్మకాలన్ని వ్యతిరేకంగా మారాయి. అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జనక్ బృందం అస్సలు స్పందించక పోవడంతో వారి తిరుపై తీవ్ర విమర్శలు వెల్లువేతుతున్నాయి. దీంతో మునుపటి పోరాటకారుడే ఇప్పుడు ఎందుకు నిలకడగా స్పందించడం లేదు? అని పలువురు కార్మికులు,అనుచరులు సైతం ప్రశ్నిస్తున్నారు.

### కోర్టు తీర్పు దిశ చూపనుంది..

ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నియామకంపై హైకోర్టు జారీ చేసిన నోటీసులు, తదనుగుణంగా వచ్చే ప్రభుత్వ స్పందనలు, తదుపరి విచారణలే అసలైన చట్టపరమైన స్పష్టతనివ్వనున్నాయి. ఒకవైపు నియామకంలో సరైన పద్ధతులు పాటించలేదన్న ఆరోపణలు, మరోవైపు పదవిలో ఉన్న నేత పనితీరుపై విమర్శలు.. రెండూ కలిపి కనీస వేతనాల బోర్డు నిర్వాహనంపై పెరుగుతున్న అపనమ్మకానికి సంకేతంగా మారుతున్నాయి. ఇకపై విచారణలో వచ్చే నిర్ణయమే —— బోర్డు నియామకాల్లో చట్టబద్ధత ఉందా లేదా అనే విషయాన్ని తేల్చనుంది. అదే సమయంలో, ఈ నియామకాలపై వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో, బోర్డు నిజంగా కార్మికుల కోసం పనిచేస్తుందా అనే ప్రశ్నలు వెలువడుతున్నాయి.

## భద్రాద్రి వద్ద ఉధృతంగా గోదావరి



(మొదటి పేజీ తరువాయి... )

పెరుగుతూ సాయంత్రానికి 4 అడుగుల మేర పెరిగింది. ఎగువన కురుస్తున్న వర్షాలతో పాటు చర్ల తాలిపేరు వద్ద గేట్లు ఎత్తడంతో దిగువకు వరదనీటిని అధికారులు వదలడంతో భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. రాత్రికి మరింత వరద పెరిగే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు.

## క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

(మొదటి పేజీ తరువాయి... )

పనులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రెడ్డి అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దిశా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత అక్టోబర్లో నిర్వహించిన దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పనుల పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతంలో తీసుకున్న నిర్ణయాలు తప్పకుండా అమలు చేయాలని పనులను త్వరితగతను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, పాము కాటు గురి అయ్యే వారికి కావలసిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని పట్వారి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా అవసరమైన సిబ్బందిని నియమించాలని అన్నారు. గుండాల మండలం లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచాలన్నారు. సీజనల్ వ్యాధులు అయినటువంటి మలేరియా, డెంగ్యూ, అతి సార ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణం పై అధికారులు సరైన నివేదికలు ఇవ్వకుండా పనులు జాప్యం చేయడంపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు తగిన సమాచారం అందించాలని దాని ద్వారా పనులు త్వరితగతిన పూర్తి చేయగలమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రెడ్డి పనులు పూర్తి చేయడంలో విఫలమైన కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను త్వరితగతిన తొలగించి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీలో వృద్ధులు వేలిముద్రలు పడకుండా ఇబ్బందులకు గురవుతున్నారని, కావున ప్రతి ఒక్క రేషన్ షాప్ నందు కౌంటర్లు ఏర్పాటు చేసి రేషన్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం చేయడం ద్వారా బియ్యం పంపిణీ చేయాలని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ ద్వారా రేషన్ కార్డుల సంఖ్య పెరిగిందని దానికి అనుగుణంగా రేషన్ షాపులను పెంచాలని దాని ద్వారా నిరుద్యోగులకు అవకాశం దొరుకుతుంది అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు మంజూరులో అలసత్వం ప్రదర్శిస్తే వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిధులు మంజూరు చేయడంలో క్షేత్రస్థాయిలో ఆధార్ నెంబర్లు తప్పుగా నమోదు చేయడం వలన కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో భాగంగా రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఉపాధి హామీ పథకం, ఇంజనీరింగ్ తదితర శాఖల ద్వారా చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై చర్చించారు. పాఠశాలలో ప్రహరీ గోడల నిర్మాణం ఎక్కడైతే అవసరం ఉన్నదో అక్కడ నూతన పద్ధతి ద్వారా మట్టి ఇటుకలతో ప్రహరీ గోడలు నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఆర్టికల్ 279 ద్వారా భవన నిర్మాణాలు, అదనపు తరగతి గదులు, రోడ్లు మంజూరు వంటి ప్రతిపాదనను అందజేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ , భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ,అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిమ్మల్ని "డిజిటల్ అరెస్ట్" చేస్తున్నాము

(మొదటి పేజీ తరువాయి... )

అన్ని మూసేసి విచారణలో పాల్గొనాలి ... తిరిగి బెంగుళూరుకు నేరుగా వచ్చి విచారణకు పాల్గొనాలని బ్లాక్ మెయిల్ చేసారు.. చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ఉండాలంటే లక్షల రూపాయలు తాము చెప్పిన ఖాతాలో వేయా లని చెప్పాడు.దింతో సదరు వైద్యుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు .ఇలాంటి సంఘటనలు ఇటీవల ఎక్కువగా జరుగు తున్నాయి మీఖాతాలోకి విదేశీ డబ్బులు అక్రమంగా ట్రాన్స్ఫర్ అయ్యాయని, కొడుకు కిడ్నాప్ అయ్యాడని, మీ సిమ్ కార్డు పై ట్రాయ్ కేసు నమోదైందని, పిల్లలపై కేసులు నమోదయ్యాయని కాల్ చేసి డిజిటల్ అరెస్టు చేస్తున్న ట్లు సైబర్ నేరగాళ్లు భయాందోళనలకు గురిచేస్తు న్నారు. ఈ కేసుల్లో డిజిటల్ అరెస్టు చేస్తున్నామం టూ వాట్సప్ చేస్తున్న వ్యక్తి పోలీస్ యూనిఫాంలో కనపడుతుంటాడు. ఇవ్వన్ని సైబర్ నేరగాళ్లు డబ్బులు కొల్లగొట్టేందుకు పన్నిన కుట్రలు.

### డిజిటల్ అరెస్టు అనేదే లేదు...

నిజంగానే నేరాలకు పాల్పడిన నేర ఘటనల్లో ప్రమేయం ఉన్న సందర్భాల్లో ఆ వ్యక్తులకు పోలీసులు నేరుగా ఇంటికి వచ్చి నోటీసులు జారీ చేస్తారు.. లేదా అరెస్టు చేస్తారు. పోలీసులు, సీబీ ఐ, ఏసీబీ, సీఐడీ అధికారులు డిజిటల్ అరెస్టులు చేయరు. డిజిటల్ అరెస్టు అనేది సైబర్ నేరగాళ్లు వారి అమాయకులను దోచుకోవడం కోసం పుట్టించిన కొత్త పదం. ప్రజలు ఏ నేరం చేయనప్పుడు ఎవరికి కూడా భయపడాల్సిన అవసరం లేదనేది మొదట గుర్తించాలి.

### 1930కు ఫిర్యాదు చేయాలి...

సైబర్ నేరగాళ్లు ఇటువంటి డిజిటల్ అరెస్టు వంటి బెదిరింపుకాల్స్ చేసిన సమయంలో నేరుగా ప్రజలు 1930కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం, ఫిర్యాదు చేయాలి.అయితే డిజిటల్ అరెస్టు పేరిట సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు చాలా మంది భయపడి డబ్బులు సమర్పించుకుంటున్నారు. విద్యావంతులే ఇటువం టి సైబర్ నేరగాళ్ల వలకు ఎక్కువగా చిక్కుకుంటున్నారు.

### అప్రమత్తంగా ఉండాలి:

**సముద్రాల జితేందర్ ,**
**సీఐ సైబర్ క్రైమ్ ,**
**భద్రాద్రి కొత్తగూడెం**




సైబర్ నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా డిజిటల్ అరెస్ట్ అంటూ ఫోన్లు చేస్తే భయపడకుండా వెంటనే స్థానిక పోలీసులకు,సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించాలి. బెట్టింగ్ యాప్లను, సోషల్ మీడియా ద్వారా వచ్చే ఏపీకే లింకులను క్లిక్ చేయవద్దు. తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, సీవీవీ నంబర్లు ఎవరితోనూ షేర్ చేసుకోవద్దు.సైబర్ క్రైమ్ బారిన పడకుండా సైబర్ క్రైమ్ వాట్స్ అప్ గ్రూప్స్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు అవగహన కల్పిస్తున్నాము ,సైబర్ నేరగాళ్ళనుండి బెదరింపు కాల్స్ వస్తే 1930 కు పిర్యాదు చేయాలి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లోని సైబర్ పోలీసులను ఆశ్రయించాలి

## ఘనంగా విగ్రహ ప్రతిష్ట పూజలు

**టేకులపల్లి,జూలై 26, ప్రజాజ్యోతి:** ఈ నెల 26, 27వ తేదీలలో టేకులపల్లి మండలం పి.కొత్త తండా ముత్యాలంపాడు గ్రామంలో బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ట నిర్వహించునున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిష్టాచార్యులు శ్రీరంగం అజయ్ సాయి చక్రి ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలతో గ్రామంలో తోరణాల అలంకరణ, గణపతి పూజ, యాగశాల ప్రవేశం, జలాధివాసం, తీర్థ ప్రసాద వినియోగం, పుణ్యపహావచనం, క్షీరా దివాసం, శయ్యా దివాసం, పుష్ప దివాసం, దాన్యాధివాసం, హోమం, అష్టదిగ్బంధనం, 27 న ఉదయం 9.22లకు బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవ వేడుక ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# యూరియా అక్రమ రవాణా అరికట్టాలి

అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు చేపట్టాలి

- భారీ వర్షాలు వరదలు పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- అత్యవసరమైతే తప్ప వైద్య శాఖ సిబ్బంది సెలవులు రద్దు
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్





**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 26, ప్రజా జ్యోతి**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సురేంద్ర మోహన్ ఐఏఎస్ శనివారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో భారీ వర్షాలు వరదలు, యూరియా నిల్వలు, సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు జాగ్రత్తలు , రేషన్ కార్డులు మంజూరు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ , సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐపీఎస్ సురేందర్ మోహన్ మాట్లాడుతూ

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు ,గోదావరి వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాలు వరదల పట్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయంలో ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో యూరియా కు సంబంధించి రెండు లక్షల టన్నుల దిగుమతి తగ్గిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ,కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి తగినంత యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 65 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులు గత సంవత్సరం కంటే అదనంగా కొనుగోలు చేశారని, దానికి కారణం యూరియా దొరకదు అనే భయంతో పాటుగా యూరియా నిల్వలపై ఉన్న తప్పుడు సమాచారం ద్వారానే అని ఆయన అన్నారు. జిల్లాలో వ్యవసాయ మార్కెటింగ్ , రవాణా అధికారులు యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అక్రమ రవాణా పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా నిల్వలు దారి మళ్లించి కొన్ని పరిశ్రమలు చట్ట వ్యతిరేకంగా వినియోగిస్తున్నాయని అన్నారు. రైస్ మిల్లులు, యాడ్ బ్లూ, సోలార్ కనెక్షన్, లిక్కర్, పాడి తదితర పరిశ్రమలలో యూరియాను చట్ట వ్యతిరేకంగా వినియోగిస్తున్నారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వరావుపేటలో ఐదు యాడ్ బ్లూ పరిశ్రమలు ఈ యూరియాను వినియోగిస్తున్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు. వాటిపై తగిన పరిశీలన జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి మారుమూల గిరిజన ప్రాంతాల్లో వర్షాకాలం సమయంలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టే విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైనన్ని మందుల నిల్వలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని అత్యవసరమే సమయాల్లో తప్ప సాధారణ సెలవులు రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మందుల కొరత, సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల ఏ ఒక్క ప్రాణహాని జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను మంజూరు అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలియజేశారు. గోదావరిలో ప్రస్తుతం 33 అడుగులు ఉందన్నారు. గోదావరి వరదలు ముందస్తు జాగ్రత్తలో భాగంగా జిల్లాలో రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఒకటి భద్రాచలం రెండవది పాల్వంచలో అందుబాటులో ఉంచినట్టు ఆయన వివరించారు. కొత్తగూడెం చాతకొండ ఎస్ డి ఆర్ ఎఫ్ లో 100 మంది కానిస్టేబుల్ కు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలపై శిక్షణ పొందినట్లు తెలిపారు. వారు వివిధ ప్రాంతాల్లో మాక్ డ్రిల్స్ కూడా నిర్వహించారన్నారు. ఆపద మిత్ర వాలంటీర్ల కోసం అగ్నిమాపక శాఖ సమన్వయంతో భద్రాచలం , పాల్వంచలో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అత్యవసర సమయంలో అవసరానికి అనుగుణంగా ఏడు బోట్లు, మైకులు, రోప్ మరియు టార్చ్ లైట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భద్రాచలం కరకట్ట పైన సైరన్ ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో మూడు వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఖమ్మం నుంచి యూరియా రావాల్సి ఉన్నదని వర్షం వలన ఆలస్యమైందని ఆయన తెలిపారు. జిల్లాలోని రైతులకు అందరికీ తెలియజేశామని వారి యొక్క ఫోన్ నెంబర్లు తీసుకుని యూరియా రాగానే అందిస్తామని తెలియజేశామని వివరించారు. జిల్లాలో నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలోని అశ్వరావుపేటలో గుర్తించి నటువంటి ఐదు యాడ్ బ్లూ పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామని, అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి యూరియా అక్రమ రవాణాను అడ్డుకుంటామని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు చర్యల లో భాగంగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ఇటీవల ఇన్సులిన్ కొరత ఉన్నప్పటికీ ప్రస్తుతం అవి కూడా అందుబాటులోకి వచ్చాయని తెలియజేశారు. వైద్య శాఖ సిబ్బందికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని అత్యవసర సమయంలో తప్ప సాధారణ సెలవులు రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. అవసరమైనటువంటి రాపిడ్ టెస్ట్ కిట్లు అన్ని అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. జిల్లావ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డుల మంజూరు పూర్తి అయినప్పటికీ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు రాష్ట్రస్థాయిలో పెండింగ్లో ఉన్నాయని జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా వ్యాప్తంగా 13,844 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 7747 ఇండ్లు గ్రౌండ్ పూర్తి పూర్తి చేసుకున్నామని, మిగిలిన వాటిని కూడా గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టామన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు జమ చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రిజర్వాయర్లు నీటి నిల్వలు అనుకూలంగా ఉన్నాయని, ఈసారి సీజన్లో రెండున్నర లక్ష ఎకరాలకు సాగునీరు విడుదల చేయడానికి అవకాశం ఉందన్నారు. అత్యవసరమైన పరిస్థితుల్లో అవసరమైన ఇసుక బస్తాలను అందుబాటులో ఉంచినట్టు వివరించారు. వనమహోత్సవంలో భాగంగా జిల్లాలో 70.65 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా ఇప్పటికే 35 లక్షల మొక్కలను నాటినట్లు తెలియజేశారు. ఈత చెట్లు 1.35 లక్షలు, తాటి చెట్లు26 వేలు కాగా ఇప్పటికే 41 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు ఆగస్టు 15 నాటికి వనమహోత్సవ లక్షణాలను పూర్తి చేస్తామని తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా 2192 పాఠశాలలో గుడ్ల సరఫరా కోసం ఈనెల 28న పేపర్ నోటిఫికేషన్ ఇస్తామని ఆగస్టు 6న టెండర్లను ఓపెన్ చేస్తామని టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ రవికుమార్, ఈ ఈ అర్జున్ రావు ,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల పరిశుభ్రతకే స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే

- స్టేట్ సర్వే టీం సభ్యులు రవీందర్రావు,ఎంపీడీవో మల్లీశ్వరి బేతంపూడి గ్రామ సర్వే



**టేకులపల్లి,జూలై26,ప్రజాజ్యోతి:** గ్రామాల స్వచ్ఛత మెరుగుపరిచేందుకు స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సర్వే చేపడుతున్నట్లు స్టేట్ సర్వే టీం సభ్యులు రవీందర్రావు, ఎంపీడీవో మల్లీశ్వరి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త సేకరణ తీరు, పారిశుధ్య సిబ్బంది చెత్త తరలింపు, ప్రభుత్వ సంస్థల పనితీరు తదితర అంశాలపై నేరుగా ప్రజలతో మాట్లాడి వివరాలను టీం సభ్యులు స్వీకరించారు. గ్రామాల్లోని నివాస గృహాలను సందర్శించి వారి అభిప్రాయాలను క్రోడీకరించి పరిశీలించారు. అలాగే గ్రామపంచాయతీ నిర్వహిస్తున్న రికార్డుల మెయింటెనెన్స్ తర్వాత ప్రజలకు అవగాహన కోసం వేసే వాల్ పోస్టర్స్ గాని పెయింటింగ్స్ అవన్నీ మొబైల్ యాప్ లో రికార్డ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ గణేష్‌గాంధీ ,డిఆర్డిఏ ఎస్బిఐ కన్సల్టెంట్ రేవతి ,ఏపీవో కాళంగి శ్రీనివాస్ ,సెక్రటరీ ,ఏపీఎం రవి ,ఫీల్డ్ అసిస్టెంట్లు భద్రం ,అంగన్వాడి టీచర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహాసభలకు తరలిన సిపిఐ మండల నాయకులు



**టేకులపల్లి,జూలై26,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం నుండి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో శనివారం సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లామూడవ మహాసభ అశ్వరావుపేటలో 26. 27 రెండు రోజులు జరుగు మహాసభకు ప్రతినిధులుగా సిపిఐ మండల కార్యదర్శి గూగులోత్ రామ్ చందర్. సహాయ కార్యదర్శిలు అయితా శ్రీరాములు. గూగులోత్ శ్రీను. కర్లపూడి సుందర్ పాల్. మౌలా. జోగా కృష్ణవేణి. జయమ్మ పాల్గొన్న సందర్భంలో రామ్ చందర్ మాట్లాడుతూ భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన జిల్లా అభివృద్ధి సాధన రానున్న ముందు రోజుల్లో కార్యాచరణను నిర్ణయిస్తారని తెలిపారు. అశ్వరావుపేటలో శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ జరిగే సిపిఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని తెలిపారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణతులసి పూజలు



**భద్రాచలం కల్చరల్ , జూలై 26,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు శనివారం స్వర్ణతులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు.కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం రామయ్యకు పట్టాభిషేక కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- కల్యాణలక్ష్మి, షాధీముబారక్, రేషన్కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్, జూలై 26 (ప్రజా జ్యోతి):** పేదప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్యార్డులో శనివారం తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రేషన్కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీని ఆయన లాంచనంగా ప్రారంభించారు. మండలానికి 29 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాధీముబారక్ చెక్కులు అందించడంతో పాటు 25 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 986 మందికి రేషన్కార్డులను అందజేయడంతో అదనంగా చేర్చిన 2116 మంది లబ్దిదారుల కార్డులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలో పేదవర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబంలో ఆడబిడ్డలకు భరోసా ఇచ్చేందుకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థికసాయంతో పాటు అనారోగ్యాల బారిన పడిన వారి కుటుంబాలకు చేదోడుగా ఉండేలా సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కేఆర్కే.ప్రసాద్ పాటు ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో బాలయ్య, ఐకేపీ ఏపీఎం నాగార్జున, మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌ంధీ, నాయకులు భజన సతీష్, ప్రసాద్, మందా నాగరాజు, పలుశాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన వృత్తి జర్నలిజం

- జర్నలిజం ఔన్నత్యాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు సహకరించాలి
- మీడియా సమావేశంలో తాళ్లూరి హరిబాబు




**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 26, ప్రజా జ్యోతి :** దేశంలో విలువలతో కూడిన వృత్తి జర్నలిజమని, సమాజానికి దిక్సూచి లాంటిదని, దాని ఔన్నత్యాన్ని కాపాడడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని యారో ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ తాళ్లూరి హరిబాబు అన్నారు. శనివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది జర్నలిస్టులు సమాజానికి దిశా నిర్దేశం చేస్తుంటే మరి కొంతమంది జర్నలిస్టుల ముసుగులో అక్రమాలకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ మధ్య కాలంలో నిరుద్యోగ యువతకు తన వంతుగా సహకరించటం బాధ్యతగా గుర్తించి ఏజెన్సీ ద్వారా యువకులకు ఉపాధి కల్పిస్తుంటే గిట్టని వారు, మీడియా ముసుగు ధరించి బెదిరింపులకు పాల్పడుతున్నారని, డబ్బులు ఇవ్వకపోతే వ్యతిరేక కథనాలు రాయడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పాల్వంచకు చెందిన ఓ విలేఖరి లక్ష రూపాయలు ఇవ్వకపోతే వ్యతిరేక కథనాలు రాస్తా అని బెదిరించి, తనపై అసత్య ప్రచారాలు చేస్తూ, తన మనోభావాలను దెబ్బతీసే విధంగా, తన పరువుకు భంగం కలిగించే విధంగా , అవాస్తవాలతో కూడిన వరుస కథనాలు రాయడం జరిగిందన్నారు. దీనిపై మనోవేదనతో, తనకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు చేశామని, వారి ఆదేశాల మేరకు సాక్షాదారాలను పరిశీలించిన పోలీసులు బెదిరింపులకు పాల్పడిన సదరు జర్నలిస్ట్ పై కేసు నమోదు చేశారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. ప్రభుత్వం ఈ కోవకు చెందిన జర్నలిస్టులపై కఠిన వైఖరి అవలంబించాలని, మీడియా రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు ఇటువంటి చర్యలను ఖండించాలని కోరారు.

# పాల్వంచ టీజీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 26, ప్రజా జ్యోతి**

పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు, ఈ సందర్భంగా పాఠశాల తరగతులు, వసతి గృహాలు, భోజనాల గది, మరుగుదొడ్లు, మంచినీటి వసతి తదితర సదుపాయాలను నిష్ణాతంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో మమేకమవుతూ వారి అభిప్రాయాలు, ఆవశ్యకతలు తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, విద్యా విధానం వంటి అంశాలపై వారికి ప్రశ్నలు వేశారు.విద్యార్థుల సమాధానాలను స్వయంగా నోట్ చేసుకుంటూ, తక్షణమే సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.భోజనశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన కలెక్టర్ త్వరలోనే అవసరమైన బెంచీలు భోజనశాల కోసం, కంప్యూటర్ ల్యాబ్ కోసం ఐరన్ స్టూల్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు.వర్షాకాలం కారణంగా పాఠశాల ప్రాంగణంలో పాదదారులు చిత్తడిగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, రూఫ్‌తో కూడిన టైల్స్ రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపారు. విద్యా సంవత్సరానికి అనుగుణంగా నిర్వహిస్తున్న "బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్" కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక వస్తువులను పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. వారి ఆలోచనా శైలి ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ బాలికల విద్యా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిష్ఠతో పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. పాఠశాలల నాణ్యతపై నిరంతర సమీక్ష జరుగుతోంది. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి అని పేర్కొన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మైథిలి, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనం చోరీ




**టేకులపల్లి,జూలై26,ప్రజాజ్యోతి:** ఇంటి ఆవరణలో నిలిపి ఉంచిన బైక్ ను గుర్తు తెలియని దుండగులు చోరీ చేసిన ఘటన టేకులపల్లి మండలంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం కేసీఆర్ కాలనీ చెందిన భూక్య వినోద్ కుమార్ (32)అనే వ్యక్తి తన బైక్ ను తన ఇంటి ఆవరణలో శుక్రవారం రాత్రి నిలిపి ఉంచారు.తెల్లవారేసరికి బైక్ ను గుర్తు తెలియని దుండగులు చోరీ చేసినట్లు బాధితుడు తెలిపాడు.బాధితుడు పోలీస్ స్టేషన్ లో కేసు పెడుతున్నట్టు తెలిపాడు.

## దాడిని ఖండిస్తూ రజక సంఘం నాయకుల ప్రదర్శన

**భద్రాచలం, జూలై 26,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలో ఎమ్మెల్యే తెల్లం అనుచరుడు రాయల శ్రీనుపై పొదెం వీరయ్య అనుచరులు దాడిచేయడం పట్ల రజక సంఘం నాయకులు శనివారం ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. భద్రాచలంలోని పాత మార్కెట్ నుంచి ఏఎస్పీ కార్యాలయం వరకు రజకసంఘం ఆధ్వర్యంలో నాయకులు ప్రదర్శనగా వెళ్లి అక్కడ రాయల శ్రీనుపై దాడిచేసిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఆయన అనుచరులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ ఈ సంఘటనకు సంబంధించి ఏఎస్పీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఏఎస్పీకి వినతిపత్రం అందజేసిన వారిలో రజకసంఘం రాష్ట్రనాయకురాలు చాకలి శ్రీలక్ష్మి, స్థానిక రజక నేతలు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు సైతం వినతిపత్రం అందచేశారు.



## పదవ తరగతి, ఇంటర్మీడియట్ కు ఓపెన్ స్కూల్ ద్వారా అవకాశం

- ఎర్రగుంట ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమం




**అన్నపురెడ్డిపల్లి, జూలై 26,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ విధానం గురించి అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉండేటి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ – 14 సంవత్సరాలు నిండిన వారు పదవ తరగతిలో, 15 సంవత్సరాలు నిండిన వారు ఇంటర్మీడియట్‌లో ప్రవేశించవచ్చని తెలిపారు.గతంలో పదవ తరగతి లేదా ఇంటర్ పరీక్షల్లో అనుత్తీర్ణులైనవారు సబ్జెక్టులు మార్చుకొని మళ్లీ పరీక్షలు రాసే అవకాశం ఉందన్నారు. ఓపెన్ స్కూల్ విధానం ద్వారా విద్యాభ్యాసం కొనసాగించాలనుకునే వారికి అవసరమైన గోడ పత్రికలు, కరపత్రాలు, సమగ్ర సమాచార పుస్తకాలను ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. వివరాలకు జి. శంకర్ మహదేవన్‌ను 84988 84725 నెంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునందరెడ్డి, శాంతకుమారి, రాజ్యలక్ష్మి, బాబూరావు, బాలు, సుశీల, పద్మ, మోతీలాల్, జయరాం, మీరాసాహెబ్, శ్రీనివాస్, హెడ్‌మాస్టర్ గంగాధర్, సిసిఓ రమణ, సీఆర్పీలు శిరీష, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గోదావరి బ్రిడ్జిపై ముంపు ప్రమాదం

- అధికారుల స్పందనకై ఎదురుచూపులు

**భద్రాచలం,జూలై 26,ప్రజాజ్యోతి :** గోదావరి నదిపై ఉన్న బ్రిడ్జిపై డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిలిచిపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పాటు, బ్రిడ్జి జీవితకాలం కూడా తగ్గుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ సమస్యను గుర్తించిన చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, ప్రభుత్వ ఉపాధ్యాయులు బానోత్ బాసు లు స్వయంగా డ్రైనేజ్‌ను శుభ్రపరిచి, నీటి నిల్వ సమస్యను తాత్కాలికంగా నివారించారు.ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి, బ్రిడ్జి నిర్వహణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. యుద్ధప్రాతిపదికన డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా ప్రయాణీకుల భద్రతను, బ్రిడ్జి మన్నికను కాపాడాలని చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు బానోత్ బాసు లు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎర్రజెండా లేని ఖండం లేదు

- ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ కమ్యూనిస్టు పార్టీ
- మరుగుజ్జులా మనకు నీతులు చెప్పేది...?
- అవసరానికి.. సంవత్సరానికి ఒక పార్టీ మారే వాళ్ళు మనకి ఎలా చెప్తారు
- మేం గెలిపించాం అనే వాళ్ళకి సిగ్గుందా ..?
- కమ్యూనిస్టులు లేకుండా కాంగ్రెస్ పార్టీకి అధికారం వచ్చేదా
- ఒకటిన్నర సంవత్సరం ఓపిక పట్టాం ...సమయం సరిపోయింది
- కమ్యూనిస్టులం పౌరుషంలో ముందుంటాం
- ప్రజలపక్షంగా నిలబడి పోరాడేందుకు దిశా, దశ చూపించెందుకే మహాసభలు
- వృధా త్యాగాలు వద్దని మావోయిస్టులకు పిలుపునిస్తున్నాం... సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావు
- సామ్రాజ్య వాదానికి, బ్రిటిష్ వాళ్ళకి వ్యతిరేకంగా పోరాడిన పార్టీ
- వ్యాపారాలు అడ్డుపెట్టుకొని చట్టసభలలో అడుగుపెడుతున్నారు... నెల్లికంటి సత్యం ఎమ్ ఎల్ సి
- మనిషి మనుగడ,సమానత్వం కోసం పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ... ఎస్ కే సాబీర్ పాషా సిపిఐ జిల్లా కార్యదర్శి

**అశ్వారావుపేట, జూలై 26, ప్రజాజ్యోతి:** ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండా లేని ఖండం లేదని అనేక దేశాలలో కమ్యూనిస్టులు ప్రజల పక్షంగా నిలబడి పోరాడుతున్నారని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావు అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని భద్రాచలం రోడ్డులో భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభలు సీనియర్ నాయకులు కామ్రేడ్ పువ్వాడ నాగేశ్వరరావు అరుణ పథకావిష్కరణతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పలువురు రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభలోని ప్రతినిధులను ఉద్దేశించి కూనంనేని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26వ తేదీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా లక్షల మందితో ఖమ్మంలో మహాసభ నిర్వహించనున్నామన్నారు. ప్రతి మూడు సంవత్సరాలకి ఒకసారి ఈ మహాసభ నిర్వహించుకుంటామని గత మూడు సంవత్సరాల్లో ఏం చేశాం ఎలా చేశామని దానిపై చర్చించడంతోపాటు భవిష్యత్తులో దిశా, దశ చూపించేందుకు ఈ మహాసభ నిర్వహణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ అంటేనే



సిద్ధాంతం, ఆచరణ, విస్తరణ అని ప్రజల తరపున పోరాటానికి మార్గాన్ని చూపిస్తూ సిద్ధాంత పరంగా నిలబడతమన్నారు. ఏక వ్యక్తి పార్టీలు ఎన్నో పుట్టిపోయాయని వాటికి సిద్ధాంతాలు అనేవి ఉండవని ప్రాంతీయవాదం, ఆత్మగౌరవం పేరుతో పుట్టిన పార్టీలు నిలకడ సాధించలేవన్నారు. కమ్యూనిస్టు పార్టీకి సిద్ధాంతమే, అధికారమని 100 సంవత్సరాలుగా ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం ఈ పార్టీకే సాధ్యమైందన్నారు. మనిషి మనుగడ, సమానత్వం, సమ సమాజం కోసమే కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని, అన్నదమ్ముల్లా కలిసి ఉంటూ మనిషిని మనిషిగా చూడడమే మాకున్న అధికారమన్నారు. అవసరాల కోసం సంవత్సరానికి ఒక పార్టీ మారుతూ ఎక్కడ నీడుంటే అక్కడికి వెళ్లి పబ్బం గడుపుకునే మరుగుజ్జులా మనకు నీతులు చెప్పేది.. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీని చిన్న పార్టీ అనటానికి సిగ్గుందా అని ప్రశ్నించారు. అధికారంలో ఉంటేనే ఏ ప్రాంతీయ పార్టీ అయినా పెద్ద పార్టీ అని లేకపోతే సున్నా పార్టీ అన్నారు. గాలి లేకపోతే మనిషి బ్రతకలేనట్టే కమ్యూనిస్టు పార్టీ లేకపోతే మనిషికి మనుగడే లేదని, ఎన్నో పోరాటాలు ఉద్యమాల ద్వారా ఇది నిరూపితమైనదని, రైతాంగ పోరాటాల ఫలితమే భూసంస్కరణ చట్టం వచ్చిందన్నారు. దేశంలో వచ్చిన ప్రతి మార్పు వెనుక ప్రతి చట్టం వెనుక కమ్యూనిస్టు పార్టీ ఉందని ప్రజల పక్షాన పోరాటాలు చేసేందుకు వెనకాడే ప్రసక్తే లేదన్నారు. మార్చి 26 నాటికి మావోయిస్టులు ఏరివేత లక్ష్యమని అమిత్ షా అంటున్నారని, చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకుందామని మావోయిస్టులు అంటున్న దమనకాండ కొనసాగిస్తున్నారని, ఏం తప్పు చేశారని వారిని చంపుతున్నారన్నారు. వృధా త్యాగాలు వద్దు అని మావోయిస్టులకు పిలుపునిస్తున్నామని, టెక్నికల్ గా అభివృద్ధి చెంది మిమ్మల్ని టార్గెట్ చేస్తూ చంపటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని, అందుకు అనుగుణంగా మీరు కూడా మారాలన్నారు. హిట్లర్ మీ తాత లాంటివాడని ఆయనే బంకర్లలో దాకోవాల్సి వచ్చిందని మీకు కాలం చెల్లినప్పుడు ఊసలు లెక్కపెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుందని మోదీ, అమిత్ షాను హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో సత్తచాటాలని, ఒక్క సీటు ఇచ్చి గెలిపించమని చెప్పే వాళ్ళకి బుద్ధివచ్చేలా చేయాలన్నారు. కమ్యూనిస్టులు లేకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదాఅని, గెలిచాక కనీసం కృతజ్ఞతలు చెప్పాలన్న ఆలోచన కూడా చేయలేదన్నారు. రోజుకు ఒక పార్టీ మారే వాళ్ళు మమ్ములను ఎలా గెలిపిస్తారని, కమ్యూనిస్టులని ఎందుకు వదులుకున్నామని బిఆర్ఎస్ వాళ్లు తలలు పట్టుకుంటున్నారన్నారు. కమ్యూనిస్టులమని పౌరుషం లో ముందు ఉంటామన్నారు. మరుగుజ్జు వాళ్ళు వచ్చి గెలిపించామంటే ఎలా ఊరుకుంటామని ఒకటిన్నర సంవత్సరం ఓపిక పట్టాం ఇంకా ఓపిక పట్టాల్సిన అవసరం లేదన్నారు. గౌరవప్రదమైన ఒప్పందం జరిగితే ఓకే లేకపోతే ప్రతి పంచాయతీలో ప్రతి వార్డులో పార్టీ తరపున ప్రతినిధి ప్రత్యక్ష ఎన్నికల్లో నిలబడాల్సిందే అన్నారు.

### వ్యాపారాలు అడ్డుపెట్టుకొని చట్టసభల్లో అడుగుపెడుతున్నారు.. నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ

వ్యాపారాలను అడ్డుపెట్టుకొని చట్టసభల్లో అడుగుపెడుతున్నారని డబ్బులు ఉంటే ఎన్నికల్లో గెలవచ్చు అని దూరంలో కార్పొరేట్ వర్గాలు ఉన్నాయని సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మహాసభలో ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పోరాడిందని అనేక ప్రజా కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించామన్నారు. దున్నేవాడిదే భూమి అని లక్షల ఎకరాలు పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ అన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకొని రథయాత్ర నిర్వహించి మత మతాల మధ్య చిచ్చు పెట్టి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని ప్రజాస్వామ్యాన్ని పౌరు హక్కులను నాశనం చేయటమే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారన్నారు. రైతాంగ ఉద్యమంతో మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయించామని బిజెపికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేస్తున్నామన్నారు. అవకాశవాద చంద్రబాబుతో నితీష్ కుమార్ తో కలిసి అధికారంలో ఉన్నారని, అది శాశ్వతం కాదన్నా సత్యం తెలుసుకోవాలన్నారు. లౌకికవాదులుగా, ప్రజాస్వామ్యవాదులుగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగించాల్సిన అవసరం వస్తుందన్నారు. నియంత పాలన సాగుతున్న దశలో సిపిఐ పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్లిన అక్కడ అమరుల త్యాగాలు కనిపిస్తాయన్నారు.

### మనిషి మనుగడ, సమానత్వం కోసం పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ.. ఎస్.కె సాబీర్ పాషా..సిపిఐ జిల్లా కార్యదర్శి

మనిషి మనుగడ, సమానత్వం కోసం పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని కమ్యూనిస్టు ఉద్యమ ప్రస్థానానికి 100 సంవత్సరాలు పూర్తికానున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు మహాసభలో ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం ఎందరో కమ్యూనిస్టులు త్యాగమూర్తులుగా నిలిచారని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందన్నారు. దళితుల, శ్రామికుల, రైతుల కోసం పనిచేసే ఏకైక పార్టీ అని సమానత్వం సమ సమాజమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర, జిల్లా, మండల, అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు



## మందుల కులానికి ఇచ్చిన ఎస్టీ కులం సర్టిఫికెట్ లను రద్దు చేయాలి.

- ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి డిమాండ్



**ములకలపల్లి, జూలై 26, ప్రజాజ్యోతి:** మ ండ ల ంలో మందుల కులానికి ఇచ్చిన ఎస్టీ ఎరుకల కులం సర్టిఫికెట్ లను రద్దు చేయాలని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేసారు. శనివారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు జగన్నాధం నారాయణ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, ముఖ్య సలహాదారు గరికే రాంబాబు పాల్గొని మాట్లాడుతూ మండలంలో మందుల కులస్తులు ఎస్టీ ఎరుకల అని ఫెక్ సర్టిఫికెట్ లు పొంది, ఎస్టీ కోటాలో తమకు రావల్సిన ప్రభుత్వ పథకాలు రిజర్వేషన్లను పొందుతూ రిజర్వేషన్లను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. బి సిలైన మందుల కులస్తులు రిజర్వేషన్లు పొందటంతో నిజమైన ఎరుకల కులస్తులకు అన్యాయం జరుగుతుందని ఆవెదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి మండలంలో మందుల కులస్తులకు మంజూరు చేసిన ఫెక్ ఎరుకల ఎస్టీ సర్ధిఫికెట్ లను గుర్తించి రద్దు చేయాలని, అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ఫెక్ సర్టిఫికెట్ లు పొందిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఎరుకల సమస్యల పరిష్కారానికి నేడు ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగే ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి అత్యవసర సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా బిసి లైన మందుల కులస్తులకు ఇచ్చిన ఎరుకల ఎస్టీ సర్టిఫికెట్ లను రద్దు చేయాలని స్థానిక తహశీల్దార్ గన్యా కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సహాధ్యక్షుడు నాగేశ్వరావు ఎరుకల, కోశాధికారి వెంకటేశ్వర్లు ఎరుకల, కార్యదర్శులు బొజ్జగాని నరేష్ ఎరుకల, గరికె తిరుపతిరావు ఎరుకల, ఇట్టా నరసింహారావు ఎరుకల, మేడా వెంకటేశ్వర్లు ఎరుకల, గరికే వెంకటేశ్వర్లు ఎరుకల, ఎర్రబడు శ్రీను ఎరుకల, గరికె లక్ష్మయ్య ఎరుకల తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కు వినతి



**ములకలపల్లి, జూలై 26, ప్రజా జ్యోతి:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ గన్యాకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్య , ఉద్యోగ ఉపాధ్యాయ రంగంలో ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ముఖ్యంగా పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేసి, పి ఆర్ సి నివేదికను వెంటనే తెప్పించుకొని 2023 జూలై 1 నుండి అమలు చేయాలని, సిపిఎస్ రద్దుచేసి ఓ పీఎస్ ను పునరుద్ధరరణ, ప్రమోషన్లు , బదిలీల షెడ్యూల్ వెంటనే ప్రకటించడం జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.. 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపద్యాయుడిని నియమించేయాలన్నారు. రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ అన్నింటిని వెంటనే మంజూరు చేయాలని జూనియర్ లెక్చరర్ పదోన్నతులలో స్కూల్ అసిస్టెంట్లకు 40% వాటాను పునరుద్ధరించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరికీ వీలైనంత త్వరగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను శాస్త్రీయంగా సవరించి విద్యార్థులు ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని 5571పి ఎస్ హెచ్ ఎం పోస్టులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ మండల అధ్యక్షులు సి హెచ్ బుచ్చిరాములు, ఎం కిషోర్, ప్రధానకార్యదర్శి యల్ అశోక్, మండల కమిటీ సభ్యులు కె గోవింద్, వి కిరణ్ కుమార్, బి సుందర్ , యల్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.